మేడేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - టెక్కలి : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయాలని భవణ నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) టెక్కలి శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మే1 తేదీ గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ వద్దకు కార్మికులు అందరు చేరుకొని అక్కడ నుండి ప్రదర్శనగా శంబానవీధిలో గల సిఐటియు కార్యాలయం నకు చేరుకోవాలని అక్కడ సమావేశం జరుగుతుంది. గావున అన్ని తరగతుల కార్మికులు హాజరు కావాలని నాయకులు నంబూరు షణ్ముఖరావు, యండ వైకుంత రావు తదితర నిర్మాణ కార్మికులు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబరు కోడ్‌లను రద్దుచేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా జరుగు సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నేలబావిలో ఇద్దరు మహిళలు ఆత్మహత్య

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం గ్రామీణ మండలం గూడెం సమీపంలో ఉన్న వ్యవసాయ నేలబావిలో ఇద్దరు మహిళలు ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికుల సమాచారం వరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన వారు మోదు సావిత్రి(54), ఈదుల వరలక్ష్మి(28)గా గుర్తించారు. వీరిరువురు తల్లి కుమార్తెలుగా గూడెం గ్రామస్తులు చెప్పారు. అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చి శవపంచనామ నిమిత్తం స్థానిక రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని శ్రీకాకుళం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే రాము తెలిపారు. ఇదిలా ఉండగా తల్లి కుమార్తె ఇరువురు గూడెం గ్రామంలోని నివాసితులు. గత 12 ఏళ్ల క్రితం కుమార్తె వరలక్ష్మి డెంకాడికి చెందిన శ్రీనివాసరావుకి ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక పాప పూర్ణ చంద్రిక ఉంది. సావిత్రమ్మ భర్త మల్లేశ్వర రావు మృతుతో నాలుగేళ్ల క్రితం కుమార్తె అల్లుడి ఇంటి వద్దకు చేరుకుంది. అనంతరం అల్లుడు శ్రీనివాసరావుకు అత్తకి మధ్య వివాదాలు తలెత్తడంతో... సావిత్రమ్మ వరలక్ష్మి తో పాటు పూర్ణచంద్రిక కూడా డెంకాడ లోని మరో ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారు. గత గురువారం పాపకి ఒంట్లో బాలేదు అంటూ డెంకాడితోపాటు విశాఖపట్నం జ్ఞానాపురంలోని చర్చిలకు తీసుకువెళ్లి, ప్రార్థనలు చేశారు. ఎంతకీ బాగుకాకపోవడంతో పాటు పాప ఎక్కువగా అరవడంతో నోటికి గుడ్డలు చుట్టి గట్టిగా నొక్కి పెట్టి పడుకోపెట్టారు. దీనితో పాప అదే చర్చిలో ఊపిరి ఆడక మృతి చెందింది. దీనిపై అల్లుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పూని చంద్రిక (11) మృతదేహం శివ పంచనామా అనంతరం తండ్రి శ్రీనివాసరావుకు అప్పగించారు. కార్యక్రమం అయిన తర్వాత సావిత్రి కుమార్తె వరలక్ష్మీ లను రమ్మని పోలీసులు చెప్పారు. ఈ క్రమంలో వారు నేరుగా శ్రీకాకుళం నగరానికి చేరుకొని గూడెం గ్రామానికి వెళ్లే క్రమంలో మార్గమధ్యంలో ఉన్న నేల బావి దగ్గరకు వెళ్లి వరలక్ష్మీ వద్ద ఉన్న చున్నీని, ఇరువురు నడుముకు చుట్టుకుని ఒక్కసారిగా బావిలో దూకేశారు. చర్చిలో పాప మృతి చెందడం ఇక్కడ తల్లి కుమార్తెలు ఆత్మహత్య చేసుకోవడంతో గూడెం గ్రామంతో పాటు డెంకాడలో విషాదం చోటుచేసుకుంది.

పెద్ద కరగాంలో శ్మశానవాటిక సమస్యను పరిష్కరించిన 'పి.బి.ఎన్'

తన స్వంత సొమ్ము రూ.7 లక్షలతో రహదారి కొన్న 'నాయుడు'

రైతుల సహకారంతో శ్మశానదారికి హద్దులు పాతిన గ్రామస్తులు

విశాలాంధ్ర - నరసన్నపేట : ఏళ్ళ తరబడి పరిష్కారం కాని సమస్యకు ఆయన మంచి మనసుతో నేడు పనులకు శ్రీకారం చుట్టారు. తాత, ముత్తాతల కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న స్మశానం రహదారికి సుమారు రూ.7లక్షలు తన స్వంత సొమ్ము రైతులకిచ్చి, తన ఉదారత చాటుకున్నారు.

వివరాల్లోకి వెళితే...మండలంలోని కరగాం పంచాయితీ పెద్ద కరగాం గ్రామానికి గత కొన్ని ఏళ్ళ నుండి స్మశానాకి వెళ్ళేందుకు రహదారి సౌకర్యం లేదు. గ్రామంలో ఏ వ్యక్తి అయినా మరణించినట్లయితే, గ్రామస్థుల సహకారంతో మృతుని కుటుంబ సభ్యులు గ్రామంలోని ఉన్న పొలం గట్లపై నుండి నడిచి, మృత దేహాన్ని స్మశానానికి తీసుకువెళ్ళాల్సిందే. వర్షా కాలంలో గ్రామానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి బంధువులకు అగ్నిపరీక్షే. మృత దేహాన్ని తీసుకువెళ్తున్నప్పుడు వర్షానికి తడిచిన పొలం గట్లపై నుండి మోపర్లు కాలుజారి క్రిందకు పడిపోయేవారు. దీనికి తోడు వరి పంట కోతకు వచ్చిన సమయంలో ఐతే, ఆ పంటను తొక్కి వెళ్ళేవారు. ఇలా చాలా సంవత్సరాల నుండి నరకం అనుభవించే గ్రామస్థులకు ఆ గ్రామ పంచాయితీ(కరగాం) సర్పంచ్, వంగ బావాజీనాయుడు(పి.బి.ఎన్) గత సర్పంచ్ ఎన్నికల ముందు పెద్ద కరగాం గ్రామస్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, సుమారు రూ.7లక్షలు తన స్వంత డబ్బులను స్మశానానికి వెళ్ళే రహదారికి ఇరువైపులా ఉన్న రైతులకు ఇచ్చి, వారి వద్ద నుండి 1000అడుగుల పొడవు, 10అడుగుల వెడల్పు గల రహదారిని కొనుగోలు చేశారు. ఈ రహదారికి సంబంధించి సోమవారం పెద్ద కరగాం గ్రామస్థులు, దారి ఇచ్చిన రైతులు సహకారంతో గ్రామం నుండి స్మశాన వాటిక వరకూ హద్దు రాళ్ళు పాతించారు. కొద్ది రోజుల్లో పొలాల నుండి మట్టిని తీసుకువచ్చి, పూర్తిస్థాయిలో స్మశాన రహదారి నిర్మాణం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వైస్ సర్పంచ్, తోట శ్రీనివాసరావు, వార్డు మెంబర్, తోట యుగంధర్, గ్రామస్థులు, తోట తవిటినాయుడు, తోట సీతారాం, టెంక అప్పన్న, తోట మురళీకృష్ణ, తోట చిన్నంనాయుడు, తోట రాంబాబు, గొండు సత్యం, తోట రామారావు, ధీర్ఘాశి మల్లేశ్వరరావు, ఇర్రి గణపతిరావు, కొంకి ఎల్లయ్య, తోట రామారావు, కడుపు లక్ష్మీనారాయణ, కిల్లి రామారావు, అలిగి వాసు, తోట రాజారావు, ఆడంగి శంకర్, తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం చూపాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రజల ఫిర్యాదులు ఆలస్యం కాకుండా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్రజల నుంచి వచ్చిన 165 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిర్ణీత గడువులోపే పరిష్కరించాలి. ఆలస్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో కొన్ని శాఖలు వెనుకబడి ఉన్నాయని గుర్తించి, ఇకపై ప్రతీ సమస్యపై వేగంగా స్పందించాల్సిందిగా సూచించారు. పరిష్కారం సాధ్యపడని ఫిర్యాదులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐతమ్ అధ్యాపకునకు డాక్టరేట్ ఆనందదాయకం

కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్అండాచ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న నక్కా లక్ష్మీ శ్రీకాంత్ కు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్శిటీ, శ్రీకాకుళం పి హెచ్ఎ పట్టాను మంజూరు చేసిందని, ఇది ఆనందదాయకమని, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సోలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ - ఎ స్టడీ ఆఫ్ మున్సిపల్ కార్పొరేషన్స్ ఇన్ నార్త్ కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై ప్రొఫెసర్ గుంట తులశీరావు మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు ఈ పిహెచ్ పట్టాను అంబేడ్కర్ యూని వర్శిటీ జారీ చేసిందన్నారు. ఐతమ్ అధ్యాపకులు డాక్టర్ నక్కా లక్ష్మీ శ్రీకాకంత్ పిహెచ్ పట్టాను సాధించడంపై కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ ఆరెండీ డాక్టర్ డి.శ్రీరాములు, హెచ్.వోడిలు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య, డాక్టర్ బి.శివకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

దాడుల్లో నాటుసారా సీజ్.. పలువురు అరెస్ట్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మందస మండలం పట్టులోగాం తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో 400 లీటర్ల బెల్లం ఊటలను నాటుసారా పొయ్యిలను ధ్వంసం చేశారు. అలాగే సోంపేట మండలం కొరంజిభద్ర గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 80 లీటర్లు నాటుసారాను సీజ్ చేశారు. నాటుసారా రవాణా చేస్తున్న ఎస్.రాము, డి.కేశవ, ఎస్.కొమండేలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోంపేట, ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ శ్రీకాకుళం సిబ్బంది, మొబైల్ పెట్రోల్ పార్టీ ఇన్‌చార్జ్ ఏఈఎస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కవిటి : గ్రామాలలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఇద్దివానిపాలెం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ నూతనంగా నిర్మాణం చేపట్టేందుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి, వైసీపీ మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, ఎంపిటిసి సభ్యులు దుద్ది సతీష్, సర్పంచ్ ప్రతినిధి గుండుపల్లి హనుమంత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

2029లో అధికారంలోకి వచ్చేది వైసీపీనే

- ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ పటిష్ఠతకు బలంగా కృషి చేయాలి

- కూటమి ఫైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

- అధికార ప్రతినిధుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న కోట గోవిందరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : 2029 ఎన్నికల్లో మరలా అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభుత్వమే అని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు. విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, నియోజకవర్గ పరిస్థితులపై, పార్టీ పటిష్టత గురించి గోవింద రావు చర్చించగా ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో కోట గోవిందరావు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సంపద సృష్టి పేరుతో తప్పించు కోవడం కూటమి అసమర్థ పాలనకు నిదర్శనము అని తెలిపారు. సామాజిక న్యాయాన్ని ఆచరణలోకి చూపిన పార్టీ ఒక్క వైసీపీ పార్టీనే అని కొనియాడారు. హామీలు కేవలం మాటలకు మాత్రమే పరి తమం కాకుండా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ప్రజల గడప వద్దకే అందించిన నాయకు డు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రతీ ఇంటా సంక్షే మం వెల్లి విరిశాయన్నారు. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబుది ఆవకాశవాద రాజకీయం అని, అధికారం చేపట్టిన నాటి నుండి దోచు కోవడమే కూటమి నేతల పాలన అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని ఎన్నో హామీల ను ప్రజలకు అందించారన్నారు. పది నెలల కూటమి పాలనకు గతంలో వైకాపా పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని ప్రజల గుండెల్లో వైకాపా స్థానం ఎప్పటికీ సుస్థిరం అని పేర్కొన్నారు. కూటమి అరాచకాలను, దౌర్జ న్యాలను, అసమర్థతను, వైఫల్యాలను ప్రతీ ఒక్కరం ప్రజల్లోకి తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. వైకాపా పార్టీ పుట్టిందే ప్రజల కోసం అనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతీ ఒక్క కార్య కర్తను సిద్ధం చేస్తూ సైన్యంలా కృషి చేద్దామని తెలిపారు. పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి ధ్యే యమని, అదే దిశగా ముందుకు సాగాలని తెలిపారు.

విద్యాసహాయకుల అసోసియేషన్ అధ్యక్షులుగా కుర్మాపు సంధ్య

విశాలాంధ్ర - టెక్కలి : మండల సంక్షేమ మరియు విద్యాసహాయకుల అసోసియేషన్ సభ్యులు ఎన్నికలపై ఇటీవల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గానికి సంబంధించి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా కుర్మాపు సంధ్య, ఉపాధ్యక్షులుగా పొన్నాడ సూర్యనారాయణ, పృథ్వి, ప్రధాన కార్యదర్శిగా మడపాల సుదర్శన్, కార్యదర్శిగా బెండి మనోజ్, కోశాధికారిగా దానుపురం ప్రదీప్, లక్ష్మణ్ణు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు కేటాయించిన పదవులను సక్రమంగా నిర్వర్తించి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్కరికి కష్టం వచ్చినా మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సహాయకుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సారవకోట గ్రంథాలయంలో వేసవి ప్రత్యేక తరగతులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోట బాపూజీ స్మారక గ్రంథాలయంలో సోమవారం వేసవి ప్రత్యేక తరగతుల ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాల అధికారిని డి.సాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను వేసవి సెలవుల్లో ఉన్నందున ఆ విద్యా ర్థులకు విద్యానాన్ని అందిం చేందుకు గ్రంథాలయాలు ఈ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుందని ఆమె అన్నారు. జూన్ 6 వరకు ఈ తరగతులకు జరుగుతాయని పది సంవ త్సరాలు నుండి 15 సంవత్సరాలు లోపగల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చునని కోరారు. ఆమెతో పాటు సహాయాధికారి రుశ్య సింగ్, రామకృష్ణ పలువురు పదవీ విరమణ ఉపాధ్యాయులు పాఠకలు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్‌గా దొనక పృథ్వీ రాజ్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లాకు శిక్షణలో ఉన్న కొత్త అసిస్టెంట్ కలెక్టర్‌గా దొనక పృథ్వీ రాజ్ కుమార్ నియ మితులయ్యారు. సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. 2002లో జన్మించిన పృథ్వీ రాజ్ కుమార్ వయస్సు 23 సంవత్సరాలు. 2024 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. మన్యం జిల్లా పార్వతీపురంకు చెందిన ఆయన తండ్రి విజయకుమార్ మండల విద్యాధికారి (ఎంఈఓ)గా, తల్లి వెంకటరత్నం గృహిణిగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో పరిపాలనా వ్యవహారాల్లో అనుభవం సేకరించేందుకు శిక్షణ పొందుతున్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సేవలందించడమే తన లక్ష్యమని పృథ్వీ రాజ్ కుమార్ తెలిపారు.

వేసవి శిబిరాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర - నందిగాం : విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవాలని స్థానిక గ్రంథ పాలకులు సత్తారు ఉదయకిరణ్ పిలుపునిచ్చారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తక పఠన చేపట్టారు.

పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

స్థలంను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గకు మహర్దశ పట్టడం ఉంది. ఎన్నో బాలరిష్టాలు అధిగమించి పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగుమం అయింది. కేంద్రీయ విద్యాలయం నిర్మాణ స్థలం 9.5 ఎకరాలను సోమవారం కేంద్రీయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూదికొండకు ఆనుకొని ఉన్న ఈ స్థలం కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి అనువుగా ఉందని తెలిపారు. 2025 -26 సంవత్సరంలో తరగతులు ప్రారంభించేందుకు అనువుగా ఉన్న రైల్వే పాఠశాల భవనాలను పరిశీలించారు. కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం పొందిన వెంటనే పలాసలో తరగతులు ప్రారంభిస్తామన్నారు. జిల్లా ఎంపీ, చంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్, పలాస ఆర్డీఓ జే.వెంకటేష్, పలాస తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావులతో చర్చించి స్థలంను పరిశీలించామని తెలిపారు. ఆయనతో విశాఖ శ్రీకాకుళం కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌లు కమల్ జీత్, సుయాబ్ ఆలం, ఏపీ టిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వితల్ రావు, పలాస పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, పలాస పట్టణ టిడిపి కార్యదర్శి నవీన్, అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ లక్ష్మణరావు, బిసి సెల్ అధ్యక్షులు కామేష్, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, జోగ మల్లి, రవిశంకర్ గుప్తా, మల్లిపెద్ది చిన్ని, అనిల్ శర్మ, తమ్మినేని గంగరావు, కొండె నర్సింహులు , దడియాల నరసింహులు, జనసేన జిల్లా కార్యదర్శి సంతోష్ పండా, పలాస బిజెపి కన్వీనర్ రామానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ చైర్మన్ నడిపేన రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రాగునీటి కొరకు, జనన మరణ ధ్రువపత్రాల కొరకు,వితంతు పెన్షన్లు మరియు ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు పలు సమస్యలపై మొత్తం 10 దరఖాస్తులు రాగా అందులో జనన మరణ సర్టిఫికెట్ల కొరకు 6, వితంతు పెన్షన్ కొరకు -1, త్రాగునీటి సరఫరా కొరకు-2, ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు - 1 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్య ఎక్కడైనా ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

హిరమండలం జీహెచ్ఎస్ విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలపదో తరగతి ఫలితాలు ఊహించని విధంగా వచ్చాయి మండలం టాపర్ రావడంతో విజయోత్సవ ర్యాలీని సోమవారం ఉపాధ్యాయులు హిర మండలం మేజర్ పంచాయతీ కి చెందిన ప్రముఖులు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం వలన ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులు అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు ఈసందర్భంగా కొనియాడారు. మండల టాపర్స్ గా టంకాల షర్మిల పూజిత(582 మార్కులు), అందవరపు భరత్ (579)మల్లాడ హారిక(573) తో పాటు21 మంది విద్యా ర్థులుఒక్కొక్కరు 500 మార్కులు సాధించారు. ఈ ర్యాలీలో వియోగదారుల సంఘ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు లాడే శ్రీకృష్ణ, వైసీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ సింహాద్రి కళ్యాణిరామకృష్ణ, వైస్ చైర్మన్ గొంటి అప్పయ్య,, గొర్లె సురేష్, పనుకు సూర్యనారాయణ, పాఠశాల ఇంచార్జ్ కె.కాంతి రాజు సిఆర్పి ధనుంజయ, ఉపాధ్యాయులు ప్రవీణ్, బాగేశ్వరరావు, దివ్య మొదలైన వారు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో టాపర్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పుస్తకాలు పంపిణీ చేసిన శ్రీధర్

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రమైన హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10 ఫలితాల్లో కొందరు విద్యార్థులు టాపర్లు గా నిలిచారు. వీరికి సోమవారం హిరమండలం జి హెచ్ స్కూల్‌లో బ్యాగ్‌లు, పుస్తకాలు, పెన్నులు హిరమండలం నకు చెందిన పి శ్రీధర్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండలమునకు మరియు స్కూల్ టాపర్ గాటంకాల షర్మిల పూజిత 582 మార్కులు సాధించింది. ఎ.భరత్ 579 మార్కులతో ద్వితీ య స్థానం ఎం.హారిక మూడో స్థానం సాధించాగా 500 పైగా మార్కులు 21 మంది సాధించారు. ఈ విజేతలకు డాక్టర్ పోతురాజు శ్రీధర్ స్కూలు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోరాంబాబు హెచ్ఎం.కేశవరావు ఎస్ఎం సి.చైర్మన్ ఎస్.రామకృష్ణ, శ్రీధర్ టీమ్ ఎం.హరిబాబు, వి.సాయి కుమార్, చీపురు ఈశ్వరరావు, పిన్నింటి అప్పల రెడ్డి, దాము, టి.సాయి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర - హిరమండలం : శాఖా గ్రంథాలయం హిరమండలం లో వేసవి శిక్షణా శిబిరంను హిరమండలం మండలవిద్యా శాఖది కారి కిలారి రాంబాబు సోమవారం లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు వేసవికాలం సెలవుల్లో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం వలన పిల్లలో సృజనాత్మకను వెలికి తీసుకునే అవకాశం కలుగుతుందని, బయట విపరీతమైన వేడి గాలి పిల్లలు చెడు తిరుగులుతిరగకుండా ఉండేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి బోర గోవిందరావు చంద్రరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఎన్.శ్రీనివాస్ మరియు గ్రంథాలయ అధికారిని కంటి ఎర్రమ్మ, సహాయకురాలు అన్నపూర్ణ పాఠకులు 25 మంది పిల్లలు తదితరులుపాల్గొన్నారు.

ఐసీడీఎస్ కేంద్రాలను నాగాలాండ్ అధికారులు బృందం పరిశీలన

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో సుపోషితా గ్రామ పంచాయితీగా ఎంపికైన దేవునల్దాడ ఐసిడిఎస్ కేంద్రంను సోమవారం నాగాలాండ్ రాష్ట్రం చెందిన సోషల్ వెల్ఫేర్ అధికారుల బృందం సందర్శించి వివిధ అంశాలపై స్థానిక అధికారులు నుండి వివరాలు సేకరించారు. పిల్లలు బరువులు, ఎత్తులు తనిఖీలు చేసి పోషణ స్థాయిపై ఆరా తీసారు. గర్భిణీ బాలింతలతో మాట్లాడుతూ వారి యొక్క బరువు, హెచ్‌బిలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందిస్తున్న సరుకులను పరిశీలన చేసి ఏ విధంగా వినియోగిస్తున్నారో పరిశీలన చేసారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారిణి ఝాన్సీ, కాశీబుగ్గ ఐసిడీపీఓ కె.పార్వతి, జిల్లా ఓ ఆర్డినేటర్ శివాజీ, జిల్లా బీపీసీ మహేష్, సెక్టర్ సూపర్వైజర్ ఆర్ ధనలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

సజ్జలను కలిసిన వైసీపీ అధికార ప్రతినిధి పూడి నేతాజీ

విశాలాంధ్ర - కవిటి : వైసీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు అధిష్టానం రాష్ట్ర రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గల అధికార ప్రతినిధులకు శిక్షణ తరగతులు విజయవాడ లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలకు ఇచ్ఛాపురం నియోజకవర్గ అధికార ప్రతినిధి పూడి నేతాజీ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డితో ఆయన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించినట్లు నేతాజీ తెలిపారు.

వైశాఖ సోమవారం శ్రీముఖలింగంలో భక్తులు సందడి

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలమూరు మండలం శ్రీముఖలింగం లో కొలువైయున్న మధుకేశ్వర స్వామిని వైశాఖ మాసం సోమవారం సందర్భంగా అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులకు ఆలయ ముఖమండపంపై ఆలయ చరిత్ర నిర్మాణ గాదులను అర్జెంటుగా తెలియజేశారు. వైశాఖమాసం మొదటి సోమవారం కనుక అనేక ప్రాంతాల నుండి భక్తులు సందర్శించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభాకర్ రావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిశీలన కార్యక్రమాలు నిర్వహించారు.

పల్లె ప్రజల కల నెరవేరిన వేళ.. కమలాపురానికి రహదారి సౌకర్యం..!

విశాలాంధ్ర - మందస : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత మందస మండలం కమలాపురం గ్రామ ప్రజలకు నడక కోసం రైల్వే శాఖ రహదారి సౌకర్యం కల్పించింది. ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని దశాబ్దాలు తరబడి శ్రీకాకుళం జిల్లా ప్రజా ప్రతినిధులకు రైల్వే శాఖ ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. ప్రజా ప్రతినిధులు కూడా అనేకసార్లు ఈ సమస్యను పరిష్కరించాలని రైల్వే శాఖను కోరారు. ఎట్టకేలకు రైల్వే శాఖ స్పందించి మందసా రైల్వేస్టేషన్ లో ప్రస్తుతం ఉన్న ప్రయాణికుల రైల్వే వంతెనను ఈ గ్రామం వరకు పొడిగింపుకు అంగీకరించి సుమారు 83 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో ప్రస్తుతం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వంతెన పనులు పూర్తయితే కమలాపురం గ్రామ ప్రజల

రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వంతెన పనులు శరవేగంగా జరుగుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారి చిరకాల వాంఛ నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో సుమారు 200 ఇల్లు ఉన్నాయి. 500 మంది ప్రజలు నివసిస్తున్నారు. దశాబ్దాలు తరబడి రహదారి లేక మందస రైల్వే స్టేషన్ పట్టాల మీదుగా నడచి హరిపురం మార్కెట్ కు వెళ్లే వారు చదువుకున్న విద్యార్థులు అయితే నానా కష్టాలు పడ్డారు. ఆగిన రైళ్ల కింద నుంచి సమీప విద్యా సంస్థలకు వెళ్లే వారు. వైద్యం కోసం ఈ గ్రామ ప్రజలు నానా అవస్థలు పడేవారు. రహదారి సౌకర్యం లేక పగలు రాత్రి సమయాల్లో రైలు పట్టాలను నమ్ముకుని వాటి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు. ఈ గ్రామం పక్కన ఉన్న మందస రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ లు రైలు పట్టాలు దాటి వెళ్ళేటప్పుడు అనేక సార్లు రైలు ప్రమాదాలు జరిగి ప్రజలు విద్యార్థులు మృత్యువాత పడటం అనేక మంది అంగవైకల్యం పాలవడం వంటి సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి. ప్రస్తుతం గ్రామానికి రైల్వే శాఖ వంతెన నిర్మాణం పొడిగించడంతో నడకదారి లభ్యం అవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లకు తమ బాధలను రైల్వే శాఖ గుర్తించినందుకు గ్రామ ప్రజలు రైల్వే శాఖకు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు 8 నుండి 5 వరకు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట 33/11 కేవీ పరిధిలో విద్యుత్ కేంద్రం 11 కెవి అలుదు ఫీడర్ వి సి బి మార్పునకు ఉపకేంద్ర నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడుతుందని ఈ రమేష్ తెలిపారు. టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శంకర్రావు ఆదేశాల మేరకు ఇప్పుడు చేపడుతున్నట్లు రమేష్ తెలిపారు. సారవకోట, గుర్రం కుమ్మరకుంట, అడ్డ పనస, ఎర్లీ బురిజువాడా, బుజ్జివాడ, అన్నపురం, ఓంద్రా పలు గ్రామాలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిలుపుదల ఉంటుందని వినియోగదారుల సహకరించాలని ఏఈజి రమేష్ కోరారు.

గ్రామ పరిసరాలు చెత్త ..శ్మశానం చెంత

విశాలాంధ్ర - పోలాకి : ఎన్నోఏళ్ళుగా పోలాకి గ్రామ పం చాయతీ పరిసరాలు నుండి సేకరించిన చెత్తాచెదారాన్ని పోలాకి మార్కెట్ ప్రక్కన స్మశానం చెంతన కుప్పలు కుప్పలుగా మూలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు పంచాయతీ సంబంధిత ఉన్నత అధికారులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు అంటున్న మాటలు రానున్న వర్షాకాలంలో దోమలు ఈగలు దుర్వాసనతో మరిన్ని రోగాలు రాకముందే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు. స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ తో ప్రస్తావించగా మండల కార్యాలయంలో పలుమార్లు జెనరల్ బాడీ లో ఎమ్మెల్యే ముందు తహశీల్దార్ వారికి పంచాయతీ చెత్తను వేసేందుకు స్థలము కోరడమైనదని, నేడు రేపు అంటూ తహశీల్దార్ పట్టించుకోవటం లేదని తెలిపారు.

ఏప్రిల్ 30 లోగా రిటర్న్‌లు దాఖలు చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లాలో ఫ్యాక్టరీల చట్టం, 1948 ప్రకారం రిజిస్టర్ అయిన రైస్ మిల్లులు, జీడి పిక్కల కర్మాగారాలు, గ్రానైట్ కర్మా గారాలు, స్టోన్ క్రషర్‌లు, షా మిల్లులు (కర్రల మిల్లులు) మరియు ఇతర పెద్ద కర్మాగారాలన్నియు ఇంటిగ్రేటెడ్ యాన్యువల్ రిటర్న్‌లను 2025 ఏప్రిల్ 30వ తేదీలోగా సింగిల్ డెస్క్ పోర్టల్ (apindustries.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా సమర్పించాలని కర్మాగారముల ఉపముఖ్యతనిఖీ అధికారి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

పదోన్నతి పొందిన ఉద్యోగికి సత్కారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కొజ్జిరియా గ్రామ పంచాయతీలో గ్రేడ్-5 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వై రాజేష్ గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శి పదోన్నతి పొంది కంచిలి మండలం అంపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయినా సందర్భంగా కవిటి మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ కు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి, ఈవో వీరభద్ర స్వామి, సీనియర్ సహాయకులు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)కు అటానమస్ స్టేటస్ (స్వయంప్రతిపత్తి హెూదా)ను యూజీసీ మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాస రావు తెలిపారు. కళాశాలలో యాజమాన్య ప్రతినిధులు సారు నాథరెడ్డి, దుప్పల వెంకటరావు, ఎస్.శ్రీనివాస్, కె.దుర్గాశ్రీనివాస్, పి.దుర్గాప్రసాద్ రాజు, హరీష్‌తో కలిసి సోమవారం నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కళాశాల జేఎన్టీయూ (విజయనగరం)కు అనుబంధంగా కొనసాగిందన్నారు. స్వయం ప్రతిపత్తి రావడంతో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సొంతంగా సిలబస్ తయారీ, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం తదితర వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహిచనున్నట్లు చె ప్పారు. పరిశ్రమలకు అనుగుణంగా, మార్కెట్లో డిమాండ్ మేరకు సిలబస్ను సిద్ధంచేస్తామన్నారు ఈ కళాశాలకు ఇప్పటికే జేఎన్టీయూ (విజయనగరం) నుంచి శాశ్వత అఫిలియేషన్, నాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్తో పాటు తాజాగా స్వయంప్రతిపత్తి రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించే ఫీజులే విద్యార్థులకు వర్తిస్తాయన్నారు. అటామనస్ హెూదా ఐదేళ్ల పాటు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చంద్రశేఖర్, వివిధ కోర్సుల విభాగాధిపతులు పాల్గొన్నారు.

వనాలు పెంచడంతో పర్యావరణ పరిరక్షణ

స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - గార : జిల్లాలో వనాలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పిలుపుమేరకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ నగరవనం ఏర్పాటుకు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గార మండలం ఎస్.మత్స్యలేశంలో అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి అటవీశాఖ అధికారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం నగర వనాలపై చర్చించి అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకూర్మం, మత్స్యలేశం ప్రాంతంలో పర్యటించారు. నగర వనాలా అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నగరవనాలు పూర్తిగా కల కోల్పోయిందని, వాటిని తిరిగి పునరుద్ధరించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని వివరించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అటవీ శాఖ అధికారి, అటవీ రేంజ్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ అధ్యక్షునిగా చౌదరి అవినాష్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) అధ్యక్షునిగా ఎస్ఎంపురం గ్రామ మాజీ సర్పంచ్, తెదేపా యువ నాయకుడు చౌదరి అవినాష్ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపా ఆవిర్భావం నుంచి ఇదే పార్టీలో కొనసాగుతూ విధేయతకు కేరాఫ్‌గా నిలిచిన ఈ కుటుంబానికి డీసీఎంఎస్ అధ్యక్షుని పదవిని అప్పగించడంతో హర్షం వ్యక్తమవుతోంది. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన అవినాష్ 2013-18 మధ్య ఎస్ఎంపురం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ఈయన తండ్రి చౌదరి నారాయణమూర్తి (బాబీ) జడ్పీ వైస్ ఛైర్మన్‌గా, జిల్లా తెదేపా అధ్యక్షునిగా, తల్లి చౌదరి ధనలక్ష్మి జడ్పీ చైర్పర్సన్‌గా వ్యహరించారు. అవినాష్ తాతయ్య చౌదరి సత్యనారాయణ స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపు పొందడమే కాకుండా రెండు సార్లు శాసనసభ్యునిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేశారు. యువకుడు, విద్యావంతుడైన అవినాష్‌కు డీసీఎం ఎస్ పదవి ఇవ్వడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఇదే నియోజకవర్గం రణస్థలం మండలానికి చెందిన దివంగత డి.సత్యేంద్రవర్మ కూడా డీసీఎంఎస్ అధ్యక్షునిగా పనిచేశారు.

కుట్టు మిషన్ ట్రైనింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కుట్టు మిషన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదటి ఈశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ప్రస్తుతం టైలరింగ్ మంచి డిమాండ్ ఉందని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఈశ్వర రావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కూటమి నాయకులు డిజిఎం ఆనందరావు, పిసిని జగన్నాథ నాయుడు, లంక శ్యామలరావు, పిన్నింటి బానోజీ నాయుడు, డీజిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం.. విద్యార్థులకు వరం

గ్రంథాలయ అధికారి కృష్ణారావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు వరం లాంటిదని, వినియోగించుకోవాలని శాఖా గ్రంథాలయాధికారి కే. రామకృష్ణ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నీతి కథలు, పుస్తకాలు చదివించడం జరిగింది. ప్రతిరోజు ఒక క్లాసు, అలాగే ఇండోర్ గేమ్స్ ఆడిపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు, రీడర్స్ నారాయణ, ఉమా మహేష్, సింహాచలం, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలకు చంద్రలేఖ ఎంపిక

విశాలాంధ్ర - సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : మే రెండో తేదీన కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు (టోర్నమెంట్) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీరు చంద్రలేఖ ఎంపికయింది. ఈ మేరకు శ్రీకాకుళంలో నిర్వహించిన ఎంపిక పోటీలో చంద్రలేఖ ఉత్తమ ప్రతిభ చూపిందని వ్యాయామ ఉపాధ్యాయులు చెక్క వాసుదేవరావు తెలి పారు. చంద్రలేఖ ఎంపిక పట్ల విద్యార్థినికి, పీడీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

ఎట్టకేలకు భారీ వర్షాలు.. ప్రజల ఆనందం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం మరియు సారవకోట మండలాల పరిధిలో అనేక గ్రామాల్లో సోమవారం సాయంత్రం అకాలంగా వర్షాలు కురవడం ప్రజలు ఆనంద వ్యక్తపరిచారు. గత 40 రోజులుగా భానుడు ప్రతాపం ఎండ తీవ్రతతో అనేక ఇబ్బందులకు ఎదుర్కొన్న ప్రజలు సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం ప్రజలకు ఎంతో ఊరట కలిగించింది. ముందు గాలివీచిన అనంతరం గాలి నిలిచిపోయి ఏకధాటిగా వర్షం కురవడం ప్రజలు ఎంతో ఆనంద వ్యక్తపరిచారు. అలాగే మూగ జీవాలో ఎంతో ఆనందం కనిపించింది ఈ వరుస ప్రభావం ఒక ఐదు రోజులు ఎండ వేడిమికు ఎదుర్కొంటుందని పలువురంటున్నారు.

కొత్త పుస్తకాలు వచ్చేసాయి

విశాలాంధ్ర - ఆమదాలవలస : రానున్న విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల కు నూతన పాఠ్యపుస్తకాలు ఎంఈఓ కార్యాలయా లకు చేరుకున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభా నికి ముందే కొత్త పాఠ్య పుసకాలు వచ్చేసాయి. కూటమీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్మాణాత్మ కాంశాలపై కొన్ని నిర్ణయాలను చేప ట్టారు. గత ప్రభుత్వం ముందుగా అందించే పాఠ్య పుస్తకాలతో అప్పటి పాలకుల ముద్రలు ఉండేవి. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం యధాస్థితిని విద్యార్థులకు ఆ పాఠ్య పుస్తకాల కిట్టు అందించా రు. 2025 -26 విద్యా సంవత్స రానికి గాను ప్రభు త్వ యంత్రాంగం పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకా లు పంపిణీ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా పుస్తకాల ను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఇంట ర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ విద్యా సంవ త్సరానికి పుస్తకాలు అందించారు. అలాగే మధ్యా హ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఆముదాలవలస పట్టణం, మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుంది. ఆముదాల వలస మున్సిపాలిటీ మరియు గ్రామ పంచాయతీ లలో 99 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందు లో 5302 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థు లకు కావలసిన పాఠ్యపుస్తకాలు సుమారు 30, 000. సోమవారం మండల కేంద్రానికి 20305 ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు జిల్లా మేనేజర్ ద్వారా మండల కేంద్రానికి చేరుకున్నాయి. విద్యా సంవ త్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పూర్తి స్థాయిలో పుస్తకాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సంబంధిత విద్యాశాఖ అధి కారి తెలిపారు.

అధికార అండతో అక్రమ ప్లాన్ అప్రూవల్?

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అధికార పార్టీ నాయకులు అండదండల ఒత్తిడితోనే ఆర్ట్స్ కళాశాల రోడ్డులో వివాదస్పద స్థలానికి మున్సిపల్ అధికారులు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేశారని బాధితురాలు లోతుగెడ్డ కృష్ణవేణి సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 1981 నుంచి తమ ఆధీనంలో ఉన్న స్థలానికి రౌతు జయలక్ష్మి అనే మహిళ తప్పుడు పత్రాలు సృష్టించిందని కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కోర్టు స్టేటస్‌కో ఆర్డర్ ఇవ్వగా, హైకోర్టులోనూ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. అయితే, రాజకీయ నాయకుల పలుకుబడితో మున్సిపల్ అధికారులు ఈ ఏడాది జనవరి 20న అక్రమంగా ప్లాన్ మంజూరు చేశారని ఆమె ఆరోపించారు. గతంలో ఆక్రమణలు తొలగించిన అధికారులే ఇప్పుడు నిర్మాణాలకు సహకరిస్తున్నారని వాపోయారు. ప్రశ్నించిన తమకు ప్రాణహాని ఉందని కృష్ణవేణి ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ ప్లాన్ రద్దు చేసి నిర్మాణాలు కూల్చివేయాలని కృష్ణవేణి కలెక్టర్‌ను కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆలయ నిర్మాణానికి దాతల సహకారం

విశాలాంధ్ర - కవిటి : ఆలయాలు అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఈ మేరకు కవిటి గ్రామ బీచ్ రోడ్డులో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆల యానికి కవిటి గ్రామానికి చెందిన కీ"శే.పొల్లయి సింహాద్రి పెద్ద కుమారుడు పొల్లయి సీతారాం రూ. 10 వేలు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతల దాతృత్వ హృదయానికి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.పాపయ్య రెడ్డి, మొగలిపురి సీతాలు పాల్గొన్నారు.

సాయి శ్రీ కి ఘనం సత్కారం

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి బీపీ కోలనీ కి చెందిన దుంప హరికృష్ణ రెడ్డి కుమార్తె సాయి శ్రీ ఇటీవల కాలంలో వచ్చిన పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 592 మార్కులు సాధించి మండలం లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన సాయి శ్రీ కి స్థానిక రైల్వే స్టేషన్ వరిది లో ఉన్న రామాలయం ప్రాంగణం లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు జగదీష్ పట్నాయక్, బుడ్డేపు కామేష్ రెడ్డి, గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పహల్గాంలో టూరిస్ట్‌లపై ఉగ్ర దాడి ఖండిస్తూ ఏపీయూడబ్ల్యూజే కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పహల్గాం లో టూరిస్టుల పైన జరిగిన ఉగ్ర దాడి ని నిరసిస్తూ శ్రీకాకుళం నగరంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ పహల్గంలో టూరిస్టుల పైన జరిగిన దాడి అత్యంత పాసవికమైన దాడన్నారు.. తీవ్రవాదులు మతాన్ని చూసి టూరిస్టుల పైన దాడి చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన మృతుల కుటుంబ సభ్యులకు ఏపీయూడబ్ల్యూజే సభ్యులు సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంచె చిన్నారావు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకాల రామారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి సిరిగిరి నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యాన్నారాయన , ఏపీడబ్ల్యూజే సభ్యులు నాగభూషణం, భాస్కరరావు, కళ్యాణ్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మొదలవలస వాసు, ధనుంజయ, జోగి నాయుడు, జయ ప్రకాష్, బుడుమూరు శ్రీరాముల నాయుడు, లైవ్ స్టాక్ అధికారి పుప్పాల తిరుమలరావు, రావాడ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.